విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 27,సెప్టెంబర్ 2024

సీపీఐ ఆధ్వర్యంలో వార్డుల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యలయ ముట్టడించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లో పలుసమస్యలు తాండవిస్తున్నయన్నారు. పట్టణంలో వీధికుక్కలు, పిచ్చికుక్కలు పిల్లలు, మహిళలు, వృద్ధులు విచక్షణా రహితంగా కరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నయన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టడంలో మునిసిపల్ అధికారులు గోరంగా విఫలం కావడం జరిగిందన్నారు.పట్టణ శివారు ప్రాంతాలైన నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నప్పటికి వర్షాలు కురిసినపుడు మురుగునీటి కాల్వలు, రోడ్లు సరిగ్గా లేక విషజ్వరాల బారిన పడుతున్నారన్నారు. ఇళ్ళల్లోకి విషసర్పాలతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బొగ్గులైన్ ప్రాంతంలో త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎందుర్కోటున్నారు. పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారు వారికి టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించి ఆ గృహాలను ఇల్లులేని పేదలకు కేటాయించాలన్నారు. పట్టణంలోని బయటిపేట, అరుంధతి నగర్, హరిజన పేట, నడగడ్డ, నబినగర్, తదితర కుందునది పరివాహప్రాంతాలలో నివసిస్తున్న వారికి కుందు పరిరక్షణ గోడ త్వరగా పూర్తిచేయాలరన్నారు. అలాగే పట్టణంలోని అనేక ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణ సమస్యలపై ఎన్నోమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాలు సమర్పించిన సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు పట్టణ సమస్యలపై దృష్టి పెట్టకపోతే మున్సిపల్ కార్యాలయంలో జరుగు కౌన్సిల్ సమావేశాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పట్టణ సమితిగా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.అనంతరం మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ అధికారికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజ నేయులు,సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్‌లు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, బేతంచర్ల సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, గోస్పాడు సీపీఐ మండల కార్యదర్శి హరినాథ్, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, సీపీఐ గోస్పాడు మండల నాయకులు జిలాని, గోకారి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దు, పట్టణ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మహిళా సంఘం నాయకులు సుశీలమ్మ, మున్ని, సత్యనారాయణ, సుబ్బరాయుడు, హుస్సేన్‌సా, సాల మద్దిలేటి, మద్దయ్య, కిట్టు, దానం, ఖలీల్, చాంద్‌బాష, కలాం భాషతో పాటు 15 మంది పాల్గొన్నారు.

వంతెనను ఢీ కొన్న లారీ దగ్ధం-క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్

విశాలాంధ్ర-చాగలమర్రి: మండల పరిధిలోని మద్దూరు సమీపంలో 40వ జాతీయ రహదారిపై వంతెనను ఢీ కొని లారీ దగ్ధమైన సంఘటన గురువారంతెల్లవారుఝామున చోటు చేసుకుంది. బనగానపల్లె నుండి సిమెంట్ లోడుతో తమిళనాడు కు వెలుతున్న టిఎన్ 52 పి7034 అనే నెంబర్ గల లారీ వెనుక టైర్ పంచర్ అవడంతో అదుపు తప్పి మద్దూరు మెట్ట సమీపంలో హైవే పైన గల బ్రిడ్జికి ఢీ కొట్టడం జరిగింది. వెంటనే మంటలు చెలరేగి దగ్ధమైంది.సమాచారం అందుకున్న ఆళ్ళగడ్డ అగ్ని మాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ వేలుమురుగన్ క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో దాదాపు గంటసేపు పోలీసులు, టోల్ ప్లాజా సిబ్బంది కష్టపడి డ్రైవర్‌ను బయటకు తీసారు.ఈ ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ డ్రైవర్‌ను స్థానిక కేరళ వైద్యశాల కు తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు.

రసాయన ఎరువుల వాడకంతో భూసారం తగ్గుదల

విశాలాంధ్ర-అవుకు: రసాయన ఎరువులు అధికంగా వాడడంత్లో క్రమంగా భూమిలో సారం తగ్గుతుందని నవభారత్ ఫర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ సుదర్శన ఆచారి అన్నారు. మండలంలోని సింగనపల్లిలో రసాయన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన పంట దిగుబడులు తగ్గుతాయని, మానవ, జంతువు వాళ్ళకి ముప్పు కలిగిస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయన్నారు. సేంద్రియ జీవన ఎరువులు వాడడం వలన పెట్టుబడులను తగ్గించుకోవచ్చని అలాగే అధిక దిగుబడిలను పొందవచ్చు అని అన్నారు. నవభారత్ ఫర్టిలైజర్స్ వారు అందించే సేంద్రియ ఎరువులు అధిక పూత మరియు దిగుబడులను అందిస్తాయని అన్నారు. జీవన ఎరువులు పంటకు భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కకు కావలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కృష్ణమూర్తి, గంగ ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రజాభిప్రాయ స్వీకరణ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండల కేంద్రమైన కొలిమిగుండ్ల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై అధికారులు గ్రామ సభ నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ లలిత సుందరేశ్వరి ఆలయంలో ఈవోఆర్డీ శ్రీహరి, ఉపసర్పంచ్ పెద్ద నాగయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి అభివృద్ధికి చేపట్టవలసిన పనులపై ప్రజల నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. స్వర్ణాంధ్ర 2047 మీ విజన్ మా మిషన్‌లో భాగంగా 2024-29లో అన్ని రంగాల్లో గ్రామ అభివృద్ధి ని ఏ విధంగా చేపట్టాలని చర్చించారు. వర్షపు నీరు గ్రామంలోకి రాకుండా ప్రత్యేక కాలువ తవ్వించి పెద్ద వంకలోకి మళ్ళించడం, స్మశాన వాటిక ముళ్ల కంపను రాళ్ళను తొలగించి రస్త ఏర్పాటు, పందుల సమస్య తొలగించుట, కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారాని కొత్తగా ట్యాంక్ ఏర్పాటు, పాత ఊర్లో డ్రైనేజీ క్లీనింగ్ చేపట్టుట తదితర వాటిని సభ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కార్యక్రమంలో నాయకులు అందే రాము, తేలికి నాగేశ్వర్ రెడ్డి, గూడూరు నాగేశ్వర్ రెడ్డి, నరసింహులు, కోటపాడు శివరామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, వెంకటరాముడు, బెజ్జం భాస్కర్ రెడ్డి, విజయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యూఎస్ ఏఈగా సుబ్రమణ్యం

విశాలాంధ్ర-రుద్రవరం : మండల ఆర్ బ్ల్యూఎస్ ఏఈగా సుబ్రహ్మణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ ప్రమోద్ ను నంద్యాల ప్రాజెక్టు కార్యాలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొలిమిగుండ్ల మండలంలో విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం ను బదిలీపై ఉన్నతాధికారులు రుద్రవరం మండలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 92 కేసులు నమోదు 64 వాహనాలు సీజ్

విశాలాంధ్ర-నంద్యాల: జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలో నేర నివారణే లక్షంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోర్స్మెంట్ పనులు జరగాలని ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్ పరిదులలో పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మట్కా, జూదం, అక్రమ మద్యం,ఇసుక, డ్రంకన్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ ఆక్ట్‌ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడం మొదలగు వాటిని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో గల అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 92 కేసులు నమోదు చేసి 64 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 417 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 2332 కేసులు నమోదు చేసి 10,77,093 రూపాయలను జరిమాన విదించడం జరిగింది. జిల్లాలో పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి 6 కేసులు నమోదు చేసి 48 మందిని అరెస్ట్ చేసి 1,21,680 రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనులలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు నాటు సారా స్థావరాలపై, విక్రయదారులపై దాడి చేసి 33 కేసులు నమోదు చెయ్యడంతో పాటు 481 బాటిళ్లు ,165 లీటర్ల నాటు సారాయిని,స్వాదినం చేసుకోవడంతో పాటు 37 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజలు హెల్త్ కేర్ సెంటర్లను ఉపయోగించుకోవాలి

త్వరలో రూ.1.20 కోట్లతో నూతన భవన నిర్మాణం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పట్టణ ప్రజలు హెల్త్ కేర్ సెంటర్‌ను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్లలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే రూ.1.20 కోట్లతో నూతన భవనాన్ని హెల్త్ కేర్ సెంటర్ కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎంవీ నగరంలో ఒక హెల్త్ కేర్ అర్బన్‌సెంటర్ ఉందని ఇక్కడ ఐదు పడకలు మాత్రమే ఉంటాయని, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు ఈఅర్బన్ హెల్త్‌కేర్ సెంటర్లను ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్య అయితే ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు రావాలని ఆమె సూచించారు. ఆళ్లగడ్డకు జాతీయ రహదారి ఉంది కావున ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయని సత్వర వైద్య చికిత్సలు అందాలంటే నంద్యాలకు తీసుకెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉందని అన్ని సౌకర్యాలతో ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా రెండేళ్లలో తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ, డా.నరసింహ, ఎంపిహెచ్ఓ దస్తగిరి రెడ్డి, ఆశా వర్కర్లు, టిడిపి నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, ఉమ్మడి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, బాల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులకు బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలి-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : చేతి వృత్తిదారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలని, సమస్యలపై పోరాడేందుకు వారికి సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం చేతివృత్తుదారుల జిల్లా సమాఖ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు వి.చిన్న సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో చేతివృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 శాతం మంది జనాభా 28 రకాల చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక జనాభా చేతి వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకం కింద 18 రకాల చేతివృత్తిదారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని కానీ ఆపథకం ఇంకా అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా చేతి వృత్తిదారులను ఆదుకుంటామని చెప్పడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వమిచ్చే రూ.10వేలు, రూ.20 వేలు వారు ఆత్మ గౌరవంతో బతకడానికి ఏమాత్రం సరిపోదన్నారు. చేతి వృత్తిదారులు గౌరవంగా జీవించాలంటే వారికి బ్యాంకుల నుండి పూచికత్తు లేకుండా రూ.2 నుండి 3 లక్షల వరకు వ్యక్తిగతరుణాలు అందజేయాలన్నారు. చేతి వృత్తిదారులకు గతంలో ప్రభుత్వం కేటాయించబడిన ఇనాం భూములు, వారికి కేటాయించబడిన స్థలాలను కబ్జాలకు గురికావడం జరుగుతుందన్నారు.ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో రజకులు, నాయిబ్రాహ్మణులు, కుమ్మరి, మేదరి, చేనేత రంగం, గొర్రెల కాపరులు ఇతర చేతివృత్తుదారుల పైన దాడులు జరిగి, గ్రామాల్లో వెలివేస్తున్నారన్నారు. చేతి వృత్తిదారులు ఆత్మ గౌరవంగా జీవించే విధంగా చూడాలని చేతివృత్తిదారులకు గ్రామీణ ప్రాంతాలలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలాలు, పట్టణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వృత్తికి సంబంధించిన స్థలాలు కేటాయించాలన్నారు. చేతి వృత్తిదారులకు 50 ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. చేతివృత్తిదారులకు సామాజిక దాడుల నుండి భద్రత కల్పించాలన్నారు.

నంద్యాల సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఇప్పటికీ అనేక గ్రామాల్లో చేతి వృత్తిదారుల మీద, నాయి బ్రాహ్మణుల మీద,రజకుల మీద వారి మహిళల మీద దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. వారందరికీ సీపీఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.ఈసమావేశంలో చేతివృత్తుదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల నూతన సభ్యుల ఎంపిక

చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో నూతన సభ్యులను ఎన్నుకున్నారు.

సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు వి చిన్న సుబ్బయ్య, రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా సమతికి సభ్యులుగా బాల నరసింహులు, భాస్కర్, నాగేంద్ర, సుబ్బయ్యలను ఎంపిక చేయడం జరిగింది. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్షౌరవృత్తి, వాయిద్యా కళాకారుల, మేదర, టైలర్లు , వడ్డెర గొర్రెల పెంపకం దార్ల రజక వృత్తిదారుల జిల్లా సదస్సును నిర్వహించాలని కోరారు.

ప్రైవేట్ వ్యాపారుల మాయాజాలం

ఇతర ఎరువులు కొంటేనే యూరియ
యూరియా బస్తా రూ. 310 నుంచి 350 విక్రయం
నిలువు దోపిడీకి గురవుతున్న అన్నదాతలు
తనిఖీలు చేసి సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర-శిరివెళ్ల : ప్రతి ఏటా పెరుగుతున్న ఎరువుల ధరలకు తోడు వ్యాపారులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తున్నారనీ అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. అధిక ధరలు అరికట్టే వారులేక పోవడం ధరల నియంత్రణ అధికారులు కన్నెత్తైన చూడకపోవడంతో రైతన్నలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. యూరియా డిఏపి 20 20 0 13,ఇతర కాంప్లెక్స్ ఎరువులు ఎం అర్ పీ ధరల కన్నా అధిక ధరలకు రెక్కలు రావడం వల్ల పెట్టుబడులు తడిసి మోపెడవుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిఏపి, 20 20 0 13 ఇతర కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని డీలర్లు కొర్రీలు పెడుతున్నారనీ చేసేదేమీలేక కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేయాల్సిన దుస్థితిఎదురవుతోందని అన్నదాతలు పేర్కొంటున్నారు.ఆర్‌బికే రైతు సేవా కేంద్రాల్లో రైతన్నలు ముందుగా బుకింగ్ చేసుకుని తరువాత దిగుమతి అయిన తర్వాత కాంప్లెక్స్ ఎరువులు యూరియా కొనుగోలు చేసి పంట పొలాలకు వాడాలంటే సమయాభావం కుదరడం లేదని రైతుల పేర్కొంటున్నారు. రైతు సేవ కేంద్రాలకు కాంప్లెక్స్ మరియు యూరియా ఎరువులు దిగుమతి అయినప్పటికీ సామాన్య మధ్యతరగతి రైతులకు దక్కేలోపే ఖాళీ అవుతున్నాయని రైతులు బహిరంగంగా పేర్కొంటున్నారు. వ్యవహారాన్ని ప్రైవేట్ వ్యాపారులు ఆసరాగా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్నట్లు రైతన్నలు విలపిస్తున్నారు.ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా విక్రయాలు జరిగితే జరపాలంటే వ్యాపారులు భయపడేవారు కానీ నేడు యదేచ్ఛగా ఎమ్మార్పీ ధరలకు దుమ్మాకొడుతూ జోరుగా అధిక ధరలకు విక్రయాలు జరుపు తూ సొమ్ము చేసుకుంటున్నా రని శిరివెళ్ల,యర్రగుంట్ల మరియు ఇతర గ్రామాల్లో మండల వ్యాప్తంగా రైతులు పేర్కొంటున్నారు.ఎమ్మార్పీకి మించి ఎరువులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూ సీచూడనట్లు వ్యవహరిస్తు న్నారనీ. రైతులకు విక్రయించే ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఆయా కంపెనీలకు ఇస్తుంది. ఆ సబ్సిడీ పోనూ కంపెనీలు ఎమ్మార్పీ ధరను నిర్ణయించి హెూల్ సేల్, రిటైల్ వ్యాపారులు రైతులకు విక్రయిస్తుంటారు. యూరియా బస్తా సబ్సిడీ పోనూ రైతులకు ఎమ్మార్పీ ధర రూ.266.50కు విక్రయించాలి. కానీ రిటైల్ వ్యాపారులు రూ.310 నుంచి రూ. 350కు విక్రయిస్తున్నారు. డిఏపి బస్తాపై సుమారు రూ. 100 కాగా, 20 20 0 13 బస్తాపై రూ. 60ల అధికంగా వ్యాపారులు రైతుల నుండి వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం యూరి యా కేటాయింపులను హెూల్‌సేల్ డీలర్లకు 40 శాతం, సహకార సంఘాలకు 40 శాతం, డీసీ ఎంఎస్‌లకు 20 శాతం కేటాయిస్తున్నారు. సహ కార సంఘాలకు, డీసీఎంఎస్‌లకు, హెూల్‌సేల్ డీలర్లకు కంపెనీ లు ఒక బస్తాను రూ. 252 లకు విక్రయిస్తారు. డిమాండ్‌ను బట్టి ఒక్కో బస్తాకు రూ.265 నుంచి రూ.275 లకు ఇస్తున్నారు. వాళ్ల రవా ణా, హమాలీ చార్జీలు, లాభం కలుపుకుని ఒక బస్తాను రైతులకు రూ.310 నుంచి 350 వరకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులపై ఒక బస్తాపై అదనంగా రూ. 40 నుంచి 90 రూపాయల వరకు భారం పడుతున్నది. పంటలకు యూరియాతో పాటు డీఏపీ, 20,20,0, 13, కాంప్లెక్సు, పొటాష్ సల్ఫేట్,ఎరువులు వేస్తారు. వీటికి అనుసంధానంగా యూరియాను అంటగట్టి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అదను దాటితే పంట దిగుబడులు తగ్గిపోతాయనే భయంతో వ్యాపారులు చెప్పిన ధరకే ఎరువులు కొనుగోలు చేయక తప్పదం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎరువులను ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాల్సిన ఆధికారులు పట్టించుకోక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయిస్తు న్నారని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధిక ధరలకు ఎరువులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శిరివెళ్ల మండల రైతులు కోరుతున్నారు.

వ్యవసాయ విజిలెన్స్ అధికారుల తనిఖీ

ఎర్రగుంట్లంలోని పలు పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో గురు ఏజన్సీస్‌లో రూ.9,98,700, విలువ గల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేసినట్లు,మరియు శ్రీ శ్రీ ఎజన్సీస్‌లో రూ.1,43,910ల విలువగల యురియాను వ్యవసాయ విజిలెన్స్ అధికారి రూపం రోనాల్డ్ సీజ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు.

పంట పొలాలకు అడ్డంగా వేసిన డివైడర్లు తొలగించాలి- సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర- జూసాదుబంగ్లా: జాతీయ రహదారి పనుల్లో భాగంగా పొలాలు త్యాగం చేసిన రైతులకు నేషనల్ హైవే అధికారులు పొలాలకు అడ్డంగా డివైడర్లు వేసి రహదారి లేకుండా ఇబ్బందులకు గురిచేయడం తగదని తక్షణమే పొలాలకు అడ్డంగా వేసిన డివైడర్లను తొలగించి రైతులకు దారి చూపాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు అధికారులను హెచ్చరించారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రమేష్ బాబు మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డుకు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొలాలు ఇచ్చారని అలాంటి పొలాలకు కనీసం వెళ్లడానికి దారి లేకుండా హైవే అధికారులు డివైడర్లు సిమెంటుతో బిగించి ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు.ఇతర ప్రాంతాల్లో పొలాలకు నేషనల్ హైవే అధికారులు దారి చూపించారని సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేశారని, అయితే ఇక్కడ మాత్రం సిమెంటు దిమ్మెలతో భయందోళన లకు గురి చేస్తున్నారని వారు అన్నారు. పంట పొలాలకు దారి లేకుండా దిమ్మలు ఏర్పాటు చేస్తే పంటలు రైతులు ఎలా కోసుకోవాలని అదేవిధంగా మందులు ఎలా పిసికారి చేయాలని,వాహనాలు ఎద్దుల బండ్లు ఎలా వెళ్లాలని వారన్నారు. తక్షణమే అర కిలోమీటర్ కి ఒకచోట పొలాలకు దారి వదిలేలా డివైడర్స్ తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ పర్యటించి రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేషనల్ అధికారులు సక్రమంగా స్పందించడం లేదని వారన్నారు. నేషనల్ హైవే అధికారులు సమావేశం పరిష్కరించలేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ, పుల్లయ్య,చెంచన్న, భాషా తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఎడతెరిపి లేని వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మండల కార్యదర్శి వీరన్న, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, వండ్ల తోటల సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషాలు డిమాండ్ చేశారు.గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేల ఇస్తామని వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ ఖరీఫ్ సీజన్లో వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన ఎడతెరిపిలేని వర్షాలకు పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమాను వర్తింపజేయడంతోపాటు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం తహసిల్దార్ రత్న రాధికకు అందజేశారు.ఏపీ రైతు సంఘం నాయకులు పాల శివుడు, అంబయ్య, రామసుబ్బయ్య, నాగన్న, దర్గయ్య, వ్య.కా.స. నాయకులు నరసింహ నాయక్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: భూ పోరాటానికి నాంది పలికిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడులు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం హయాంలోని భూస్వామ్య శక్తులు, దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి చాకలి ఐలమ్మ. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత, సాయుధ పోరాటానికి వేదుకయింది. ఆమెకు తగిలిన ఎదురు దెబ్బలకు వెనకడుగు వేయలేదు, లాటీలు, తూటాలను లెక్క చేయలేదు. భూమి నాది, పంట నాది మధ్యలో నీ పెత్తనమేందని దొరల అరాచకాలపై మాటల తూటాలు పేల్చిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. మహిళల్లో చైతన్యం రగిల్చి, కూలీలు, రైతుల్ని ఏకతాటిపైకి తెచ్చిన మహాయోధురాలు చాకలి ఐలమ్మను ఇప్పటి ప్రజలు, విద్యార్థినులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా నారాయణ

విశాలాంధ్ర-డోన్ : సీపీఐ మండల కార్యదర్శిగా బి.నారాయణ ఎన్నికయ్యారు. రెండు రోజుల క్రితం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశం సీపీఐ మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామ చంద్రయ్య, సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్.రంగనాయుడులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మండలం కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా సీసంగుంతల గ్రామానికి చెందిన బి.నారాయణను సీపీఐ మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణలు గురువారం తెలిపారు.సీసంగుంతలకు చెందిన బి.నారాయణ చిన్నతనం నుండే గ్రామంలోనూ..డోన్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ పేదల కోసం చేస్తున్న పోరాటాలను చూసి పార్టీ చేస్తున్న పోరాటాల్లో పాల్గొనేవరన్నారు.ఈ పోరాటాల్లో భాగస్వామి కావాలని ఉద్దేశంతో వ్యవసాయ కార్మిక సంఘం డోన్ నియోజకవర్గం కార్యదర్శిగా జిల్లా స్థాయిలో పనిచేస్తూ సీపీఐ డోన్ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ పిలుపులు ఇచ్చిన వాటిని తప్పకుండా అమలు చేస్తూ పార్టీలో క్రమశిక్షణతో నడవడం జరిగిందని, భవిష్యత్తులో రైతులు కార్మికులు పేర్కొంటున్న సమస్యలపై ప్రజాపోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఎన్నికైన నారాయణకు అభినందనలు తెలిపారు.

నీట మునిగిన నాపరాతి గనులు

ఇబ్బంది పడుతున్న యజమానులు..కూలీలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నాపరాతి గనులు నీట మునిగాయి. దీంతో గనుల యజమానులతో పాటు కూలీలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈనెల 23న బెలుం, బెలుం సింగవరం, మీర్జాపురం గ్రామాల అభివృద్ధిలో భారీ వర్షం కురవడంతో ఆగ్రామాల పరిధిలోని నాపరాతి గనుల్లోకి భారీగా నీరు చేరింది. భారీ వర్షం కురవడంతో గనులలోని కటింగ్ మిషన్‌లతో పాటు,పై మోటర్లు మునిగిపోవడంతో దెబ్బతిన్నాయి. దీంతో నాపరాల ఉత్పత్తి తాత్కాలికంగా నిలిచిపోవడంతో కూలీలకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారు. గనుల యజమానులు కూడా ఆర్థికంగా నష్టపోయారు. గనులలో నిలిచిన నీటిని తొలగించేందుకు కొందరు యజమానులు ప్రయత్నాలు చేస్తుండగా మరికొందరు వేచి చూస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలో నాపరాతి గనులే జీవనాధారంగా ఉన్నాయి.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 27, సెప్టెంబర్ 2024

ఏఐవైఎఫ్ పోరాట ఫలితమే.. డా.మైత్రేయి సస్పెండ్

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సుపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ప్రైవేట్ క్లినిక్‌కు ప్రాధాన్యతనిస్తూ గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి ప్రాణాలు బలిగొంటున్న డా.మైత్రేయని సస్పెండ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య దశలవారి ఉద్యమ ఫలితంగా ఇవాళ వైద్య ఉన్నతాధికారులు డా. మైత్రేయని సస్పెండ్ చేయడం జరిగింది. అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ మాట్లాడుతూ అఖిలభారత యువజన సమాఖ్యగా వైద్యఉన్నత అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ అదే విధంగా ప్రభుత్వ హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలు డాక్టర్లు నర్సులు కొరతను పరిష్కరించాలని వంద పడకల నూతన వైద్యశాలను త్వరలోనే ప్రారంభించి పేద ప్రజలకు నాయంగా వైద్యం అందేలాగా ఉన్నతమైన సూపరిండెంట్‌ని నియమించే లాగా దృష్టి పెట్టాలన్నారు. అంతేకాకుండా రోగుల పట్ల గర్భిణీ స్త్రీల పట్ల అన్ని రకాలైన వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నాం.

వరద బాధితులకు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ విరాళం



విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: వరద బాధితులకు అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ వేతనంను సీఎం రిలీఫ్ ఫండ్ లో అంగన్‌వాడీ టీచర్ వేతనంలో రూ 60, హెల్పర్స్ లో రూ.40 జమ చేయాలని నోడల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందచేశారు. గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ఆఫీస్‌లోని నోడల్ ఆఫీసర్ పద్మినికి జిల్లాలోని అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ఈ మధ్యకాలంలో సంభవించినటువంటి వరదల, విపత్తుకు కర్నూలు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు వర్కర్ 60 రూపాయలు లాగా హెల్పర్ 40 లాగా సీఎం రిలీఫ్ ఫండ్ కుజమ చేయమని,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం, ఏపీఅంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ సంఘాలు కోరాయి.

ఏఐటీయూసీ అంగన్వాడి అనుబంధ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, సిఐటియు జిల్లా నాయకులు రాధాకృష్ణ, అంగన్వాడి నాయకురాలు దర్గా తమ గౌరవ వేతనం నుండి ఇవ్వాలని నోడల్ ఆఫీసర్‌కి వినతి పత్రం అందజేశారు.

స్వామినాధన్ కమీషన్ సిఫారస్ అమలు చేయాలి-ఏపీ రైతుసంఘం

విశాలాంధ్ర-కర్నూలు: స్వామినాధన్ కమీషన్ సిఫారస్‌ను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు.గురువారం సీఆర్ భవన్‌లో రైతు సంఘం నాయకులు కృష్ణ నాయక్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు.చేతి వృత్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.రామాంజనేయులు,ఏపీ రైతుసంఘం జిల్లాకార్యదర్శి కె జగన్నాధంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ రైతుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామన్నటువంటి కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు చట్టబద్ధత చేయలేదు. తాము అధికారులకు వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతుల అప్పులు రెండింతలు, మూడింతలు అయ్యాయన్నారు. తక్షణమే పక్కన ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలన్నీ మాఫీ చేయాలన్నారు.నకిలీ విత్తనాలు,నకిలీ ఫెస్టిసైడ్స్ అరికట్టాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో వేదవతి,గుండ్రేవుల, ప్రాజెక్టులను తక్షణమే పనులు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి,పీ.రామకృష్ణారెడ్డి, నగర పార్టీ సహాయ కార్యదర్శులు మహేష్, డి.శ్రీనివాసరావు లు తదితరులు పాల్గొన్నారు

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సమస్యలు పరిష్కారించాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-దేవనకొండ: మండల కేంద్రమైన దేవన కొండ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అసంపూర్తి భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని, మెయిన్ రోడ్డు నుండి కస్తూర్బాకు వెళ్లే రహదారిపై సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు భాస్కర్, మధుల ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు నెలకొన్న సమస్యలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విద్యాలయంలో గత ప్రభుత్వంలో నాడు-నేడు పథకం కింద మంజూరైన అదనపు గదుల నిర్మాణ పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగిందన్నారు. అదనపు గదులు పూర్తయితే విద్యార్థినిలకు చదువులు కొనసాగేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. అదనపు గదుల నిర్మాణం పట్ల ఇదివరకే గతంలో అనేకమార్లు మండల, జిల్లా స్థాయి అధికారులకు విన్నవించుకున్న చర్యలు శూన్యం అన్నారు. అలాగే కర్నూలు - పత్తికొండ ప్రధాన రహదారి నుండి కస్తూర్బా గాంధీ విద్యాలయానికి వెళ్లే రహదారి పూర్తిగా మట్టి రోడ్డు కావడంతో వర్షం వస్తే జారి కింద పడే దుస్థితి దాపురించిందన్నారు. విద్యార్థినిల తల్లిదండ్రులు, టీచింగ్ ఫ్యాకల్టీ స్కూలుకు వచ్చే సమయంలో మట్టి రోడ్డు కావడంతో వర్షం పడిన సమయంలో బురదలో జారిపడిన సందర్భాలు అనేకంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు స్పందించి మండల కేంద్రమైన దేవనకొండ నందు గల కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు నెలకొన్న సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకొని విద్యార్థినిల అవస్థలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు.

తన పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడితే ఫిర్యాదు చేయండి-మంత్రి టీ.జీ.భరత్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : తన పేరు చెప్పుకొని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వారిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. తన పేరును వాడుతూ డబ్బుల కోసం బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై మంత్రి టి.జి భరత్ ఘాటుగా స్పందించారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను తాను ఎప్పటికీ ప్రోత్సహించనని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.నిజాయితీగా ఉంటూ దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో ఉన్నామని.. తన పేరును దుర్వినియోగం చేస్తూ ప్రజలను, ఇతర వర్గాలను ఇబ్బందులు పెడితే సహించబోనని చెప్పారు. తాము ఏ పని చేసినా పారదర్శకంగా ఉంటుందని. ఇది ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. ప్రజలందరూ ఇది గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. అవినీతిపరులు, అక్రమార్కుల నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మంత్రి టి.జి భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పేరుకే కార్పొటేట్..అక్కడంత లోప భూయిష్టం

ఆలూరులో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు ఇష్టరాజ్యం
తూ..తూ..మంత్రంగా తనిఖీలు చేపట్టిన విద్యాశాఖాధికారులు

విశాలాంధ్ర-ఆలూరు : రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల్లో గత ప్రభుత్వం ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశ పెట్టింది. కానీ గత ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం ఎలా ఉన్న. ప్రస్తుతమున్న ప్రభుత్వంలో కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్లో ఆయా యాజమాన్యాలు అడిదే అట. పాడిందే పాటగా మారింది. ఆయా ప్రయివేట్ పాఠశాల్లో అధిక ఫీజుల దోపిడితో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తల్లి తండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఈతతంగం వెనుకబడిన నియోజకవర్గంలోని ఆలూరు మండలంలో పలు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుటుండటం కోసమేరుపు. ఇటు విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తుతు మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తారు.నియోజకవర్గ కేంద్రం కలకాలం రేగుతోంది వివరాల్లోకి వెళితే...

ఆలూరు మండల కేంద్రంలో దాదాపుగా 9 దాకా ప్రైవేట్ ఒక కార్పొరేట్ పాఠశాలున్నాయి. ఈ విద్యాసంస్థల్లో చాలా వరకు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్ అనే పేరుతో పాఠశాల ఏర్పాటు. ఇదే పాఠశాల్లో తమ యొక్క విద్య సంస్థ పేరుతో మెటీరియల్‌ని అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ధరలకు అమ్ముతు నిలువు దోపిడీ చేస్తున్నారని వారి తల్లి దండ్రులు వాపోతున్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని కార్పొరేట్ స్కూల్ , ఫౌండేషన్ స్కూల్ అని చెప్తూ లక్షల్లో ఫీజులు వసులు చేస్తూ ధనర్జనే ధ్యేయంగా దోచుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యాశాఖాధికారుల అలసత్వంతో యాజమాన్యాలు ఇష్టమెచ్చినట్లు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. పెరిగే ఫీజులతో పేద విద్యార్థులకు చదువులు అందని ద్రాక్షలా మారింది. ఫీజుల నియంత్రణపై అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడంతో యాజమాన్యాలు, ఫీజులు తమ ఇష్టారాజ్యాంగ పెంచుకున్నారు.రకరకాల పేర్లతో పుట్టుకొస్తున్న పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అడ్మిషన్స్ మొదలు స్కూల్లో విద్యార్థులకు అవసరమైన గుర్తింపు కోసం పాకులాడే యాజమాన్యం ఇచ్చే టైలు, బెల్టు, షూసు, బుక్స్ వరకు యాజమాన్యాలు నిర్ణయించిన అధిక ధరలకే కొనుగోలు చేయాల్సి ఉందని విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆమోదంతోనే ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేట్ స్కులు, ప్రైవేట్ పాఠశాల్లో జరుగుతున్నా అధిక ఫీజుల దోపిడీపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం..!

కోమలాదేవి, మండల విద్యాశాఖ అధికారిణి

అలాంటి స్కూలు మా దృష్టికి వస్తే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.అక్రమ డొనేషన్లు అధిక ఫీజులు ఇలాంటివి ఏ పాఠశాల్లో జరిగిన విద్యార్థులు గానీ.. వారి తల్లి దండ్రులు తమ దృష్టికి తీసుకొస్తే అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం కాకుండానే సంభందించిన అధికారుల నిర్ణయం మేరకు పాఠశాలల గుర్తింపును రద్దు చేసేందుకు వెనుకడుగు వేయం.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన దాతలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఎస్సీ కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. గురువారం వైసీపీ యువజనవిభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్‌రెడ్డి తరుపున రూ. 25 వేలు, కీ.శే. శివ రామిరెడ్డి కుటుంబం తరుపున రూ.15 వేలు నగదు, వైసీపీ మండల నాయకులు తరుపున రూ.10 వేలు విలువ గల నిత్యావసర సరుకులు మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి,విజేంద్రరెడ్డి, శివరామరెడ్డి, రామాంజనేయులు, బ్రహ్మయ్య ఆచారి, ముక్కరన్న, అర్లప్ప, ప్రసాద్, ఏసన్న బాధిత కుటుంబ యజమాని శాంతిరాజుకు అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే సీపీఎం నాయకులు తిక్కన్న, పరమేష్, హనుమంతు, ఉప్పర ఈరన్న నిత్యావసర వస్తువులు, రూ. 2,500 నగదు అందజేశారు. వైసీపీ నాయకులు కురువ గుడిసె నరశింహులు సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, సంఘ పెద్దల సమక్షంలో రూ.5,016 నగదును అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్యుత్‌శాఖ సిబ్బంది ఏఈ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రూ.10వేలు నగదును అందజేశారు. పెద్దకడబూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రంగప్ప నిత్యావసర సరుకులు, జైభీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జానయ్య, రాష్ట్ర కార్యదర్శి జడ రవిల ఆధ్వర్యంలో మండల నాయకులు ఆదాం నిత్యావసర వస్తువులు, రూ.5 వేల నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-ఆదోని రూరల్: అలసందగుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బి. వెంకటేశ్వరమ్మ అనే విద్యార్థిని అండర్-14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి గురువారం మీడియాకు తెలిపారు. ఈనెల 24,25న ఆదోని పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో పాఠశాల క్రీడా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో విద్యార్థిని నైపుణ్యమైన సత్తాచాటడంతో బోయ వెంకటేశ్వరమ్మ అండర్-14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని బోయ వెంకటేశ్వరమ్మను అభినందిస్తూ క్రీడలపై ఉన్న నైపుణ్యతను వివరిస్తూ కొనియాడారు.పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోయినప్పటికీ,క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఎంతగానో కృషి చేసిన డ్రాయింగ్ ఉపాధ్యాయుడు "కీరా"ను తోటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ స్థాయిలో విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయుడు కీరా ఛాయాశక్తులు వహించి కృషి చేస్తున్నారని కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు అభివర్ణించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగప్రసాద్, శిరీష,మౌలాలి,శశికాంత్, అమీనా బీ,జ్ఞానోదయ నాయక్,జానకి,అంజనమ్మ పెద్దయ్య,సుజాత,రాధా, సాజిదా,సుష్మ తదితరులున్నారు.

28న రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రంలో శనివారం స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శిటీ.కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. సీపీఐ, ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలస్థాయి అధికారుల సహకారంతో స్థానికప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిబిరం ఉంటుందని ప్రజలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, చిన్నమాదులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు కనకవీడు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-నందవరం: వివిధ రకాల జిల్లా స్థాయి పోటీలకు కనకవీడు జెడ్పి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక హర్షించదగ్గ విషయమని కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. గురువారం ఆమె పాఠశాల్లో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఎమ్మిగనూరు ప్రభుత్వ హైస్కూల్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి చెస్, యోగ సెలెక్షన్స్ లో జిల్లా స్థాయికి వీరబాబు, వీరేంద్ర, కబడ్డీలో బాలురు అండర్-14 విభాగంలో ప్రకాష్, రవీంద్ర, రఫీక్‌లు, బాలికల విభాగంలో వీరేశమ్మ, శైలజ, గౌతమి, అనసూయ, శారద జిల్లా స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జ్ఞానప్రకాష్, విజయ్, రాము, రామాంజినేయులు, నాగరాజు, వెంకటేశప్ప, కుమార్, వెంకటేష్, దవలేశ్వరి, మీనాక్షి, పీడీ ఈరన్న మరియు విద్యార్థులను అభినందించారు.

మనోధైర్యంతో బధిరులు అన్నిరంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-జిల్లా పరిషత్ : మనోధైర్యంతో బధిరులు అన్ని రం గాల్లో రాణించాలని విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా పేర్కొన్నారు. గురువారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవం విభిన్న ప్రతిభావంతులు, పిల్లాల, వయోవృద్ధులు సంక్షేమ పథకాలశాఖ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. బధిరులు కూడా మనోధైర్యంతో ముందుకు సాగుతూ అన్ని రంగాల్లోనూ విజయం సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బధిరుల కొరకు 2018-19 నుండి 2022-23 వరకు 25 పోస్టులు నియామకం చేయడమైనదన్నారు. 2024-25కి వివిధ శాఖలలో పోస్టులు గుర్తించడం జరిగిందన్నారు. ఎస్ఆర్డి ఎక్సటెన్షన్ జీవో వచ్చిన తర్వాత నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం జరుగుతుందని ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బధిరులకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2019 నుండి ఇప్పటివరకు 200 ల్యాప్‌టాప్‌లు, 195 స్మార్ట్ ఫోన్లు, 207 వినికిడి యంత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బధిరులకు ఇంకా ఏవైనా సమస్యలుంటే రాతపూర్వకంగా ఇచ్చినట్లయితే వాటి పరిష్కారానికి ఉన్నత స్థాయి అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. డా. నాగ ప్రసాద్ మాట్లాడుతూ బధిరులు మనోధైర్యంతో గృహాల నుండి బయటికి రావాలని అందరూ చక్కగా విద్యను అభ్యసించి, సంఘాలుగా ఏర్పడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినట్లయితే సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు.అంతకు మునుపు జిల్లా పరిషత్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ కార్యాలయం సూపరిండెంట్ సాల్మన్ రాజు, ఖాజా బధిరుల సంఘం వైస్ ప్రెసిడెంట్, ప్రభుత్వ బధిరుల ఉద్యోగుల సంఘం సభ్యులు వాసుదేవ రెడ్డి, సాధిక్‌భాష, షకుర్ బాష, రాఘవేంద్రలు పాల్గొన్నారు.

తెక్కలకోట రోడ్డును మరమ్మతు చేయండి

విశాలాంధ్ర-హాళగుంద : స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి తెక్కలకోటకెళ్లే పురాతన రోడ్డును మరమ్మతు చేయాలని ప్రజలు గురువారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్షానికి రోడ్డు గుంతల మయంగా మారిందని ఆరోపించారు. రోడ్డు గుంతలో వర్షంనీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎంతోమంది రోడ్డుపై పొలాలకు, ఊర్లకు ప్రయాణిస్తున్నారని, బ్రిటిష్ కాలం నాటి రోడ్డు మరమ్మతుకు నోచుకోక అధ్వానంగా ఉన్నదని విద్యావంత యువకులు పేర్కొన్నారు. తెక్కలకోట రోడ్డు ద్వారా హెు న్నూర్, హెు నూర్ కొట్టలా, కే బెళగల్, రా రవి, సిరుగుప్ప తదితర ప్రాంతాలకు ప్రజలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతు చేసి పుణ్యం కట్టుకోవాలని ప్రజలు కోరారు.

హుండీ ఆదాయం రూ. 3.90 లక్షలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గిడ్డాంజనేయస్వామి దేవస్థానంలో ఈవో రాంప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు నెలల స్వామివారి హుండీని భ్రమరాంబ సేవా సమితి వారిచే లెక్కించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.3,90,040 వచ్చింది. ఈ సందర్భంగా ఈవో రాంప్రసాద్ మాట్లాడుతూ హుండీ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుబ్బారాయుడు, ఆలయ పూజారులు నాగరాజు స్వామి, బసవరాజు స్వామి, గిరి స్వామి ఆలయ సిబ్బంది ఆచారి పాల్గొన్నారు.

నేడు కోట్ల విజయ భాస్కరరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-జిల్లా పరిషత్: జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావ్ భవనంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమం జరుగునని గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పరిగెల మురళీ కృష్ణ తెలిపారు. ముందుగా హంద్రీనది తీరాన గల కిసాన్ ఘాట్‌లో స్వర్గీయ కోట్ల విజయభాస్కరరెడ్డి సమాధిని దర్శించి పూలమాలు వేసి నివాళులర్పించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మురళీకృష్ణ తెలియజేశారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-హాళగుంద : ఆలూరు తాలూకా లెవెల్ నందు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అండర్-14 విభాగంలో నేతాజీ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు కబడి క్రీడా మహిళ విభాగంలో ఎం అపూర్వ, జిల్లా స్థాయి పోటీలకు అదే కబడ్డీ క్రీడా పురుషుల విభాగంలో ఎం.హరికృష్ణ, భరత్ కుమార్, ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారనీ హెడ్మాస్టర్ గోపీనాథ్ గురువారం తెలిపారు. డిస్కస్‌త్రో విభాగంలో రాజాసాబ్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల పి.ఇ.టి యూసుఫ్ మరియు హెడ్మాస్టర్ గోపీనాథ్, కరస్పాయింట్ బి మల్లికార్జునలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఏకాగ్రత అవసరం

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : రైఫిల్ షూటింగ్ క్రీడాకారులకు ఏకాగ్రత అవసరమని జిల్లా ఒలింపిక అసోసియేషన్ అధ్యక్షులు బి. రామాంజనేయులు సూచించారు. గురువారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని రైఫిల్ షూటింగ్ అకాడమీలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14, 17 బాల బాలికల ఎంపిక పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందనలు తెలియజేస్తూ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్టు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు జిల్లాషూటింగ్ అసోసియేషన్ తరపున పతకాలు బహుకరించనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు హర్షవర్ధన్, గిడ్డయ్య క్రీడా సంఘ ప్రతినిధులు లక్ష్మయ్య, ఎం.ఎం.డి. భాష, సుధీర్ అభినందించారు.

ప్రతి శాఖా కార్యాలయం శుభ్రంగా ఉంచుకోవాలి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని కార్యాలయాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో ఉన్న అన్ని కార్యాలయాలను కలెక్టర్ సందర్శించి శుభ్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో ఉన్న కార్యాలయాలన్నీ శుభ్రంగా ఉండడంతో పాటు ప్రాంగణం అంతా శుభ్రంగా ఉంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో ఉన్న పార్క్ లను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఎక్కడైనా గుంతలు ఉన్నట్లయితే వాటిని చిప్స్ తో కవర్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.తొలుత కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన రెవెన్యూ విభాగాలు, డి ఆర్ ఓ ఛాంబర్, డిపిఓ, ట్రెజరీ, సర్వే, కో ఆపరేటివ్, వ్యవసాయ, డ్వామా, డిఆర్డిఏ, పశుసంవర్ధక శాఖ, విద్యా శాఖ, తదితర కార్యాలయాలను పరిశీలిస్తూ కార్యాలయాలను మరింత శుభ్రంగా ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితులలోనూ కారిడార్ లో చెత్తను వేయకూడదని, బాత్రూం లను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కొన్ని శాఖల కార్యాలయాల బయట చెత్త ఎక్కువగా ఉందని,ఎప్పటికప్పుడు చెత్తను క్లీన్ చేయించి శుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత శాఖల హెచ్ ఓ డి లకు సూచించారు.. విద్యాశాఖ ఎదురుగా ఉన్న గ్రౌండ్ ను సక్రమంగా నిర్వహించి, శుభ్రంగా ఉంచుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ లు అవసరం ఉన్న చోట ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహించుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కారిడార్ లో చెత్తను వెయ్యకుండా ప్రతి కారిడార్ లో 2 నుండి 3 డస్ట్ బిన్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.చేనేత, జౌళి శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న బురదను వెంటనే క్లీన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

టీ స్టాల్ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టీ స్టాల్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వాహనాల పార్కింగ్ క్రమబద్ధంగా ఉండేలా శాఖల వారీగా వాహనాల పార్కింగ్ కు స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఏ శాఖ ఎక్కడ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి అని పార్కింగ్ ఏరియా లను నోటిపై చేయాలని కలెక్టర్ డి ఆర్ ఓ ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డి ఆర్ ఓ చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-హాళగుంద: భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు స్థానిక మడివాల మాచ్చయ్య గుడి అవరణంలో గురువారం ఘనంగా చేపట్టారు.చాకలి ఐలమ్మ చిత్రపటానికి కురుకుంద నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ 1895 లో ఒరుగంటి మల్లమ్మ, సాయిలకు నాల్గవ సంతానంగా కిష్టపురం - వరంగల్ జిల్లాలో జన్మించిందన్నారు. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యను పెళ్లి చేసుకున్నారని, వీరికి నలుగురు కొడుకులు, కూతురు, కులవృత్తితో కుటుంబాన్ని పోషించు కోలేని ఉద్దేశంతో, భూమినే నమ్ముకున్న ఐలమ్మ.పాలకుర్తిలో మల్లంపల్లి భూస్వామి కొండలరావు దగ్గర 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుంద న్నారు. రజక కులానికి చెందిన ఐలమ్మ, 80 ఎకరాల దొర భూమిని ప్రజలకు పంచారు 10 లక్షల ఎకరాల భూపంపడం జరిగింది. ఐలమ్మ ఉద్య మం స్పూర్తికి ప్రదాత, చివరకు 1085 సెప్టెంబర్ 10న ఐలమ్మ అనారోగ్యంతోతుది శ్వాస విడిచారు. భూమికోసం, భుక్తి కోసం, పట్టిచాకిరి విముక్తి కోసంనిజాం హయాంలోని భూస్వామిక శక్తులు, దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి చిట్యాల ఐలమ్మ. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత, సాయుపోరాటానికి ఐలమ్మ వేదికైంది. దెబలకు వెనకడుగు వేయలేదు, లాటీలు, తూటాలను లెక్క చేయలేదు. భూమి నాది, పంట నాది మధ్యలో నీ పెత్తనమేందని దొరల అరాచకాలపై మాటల తూటాలు పేల్చిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారుమహిళల్లో చైతన్యం రగిల్చి, కూలీలు, రైతుల్ని ఏకతాటిపైకి తెచ్చిన మహా యోధురాలు చిట్యాల ఐలమ్మనీ ప్రజలు స్పూర్తిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారుదున్నే వాడిదే భూమని సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ నిప్పుకనిక లాంటివారుఈ కార్యక్రమంలో లక్ష్మన్న , మల్లికార్జున,నాగరాజు, కరెంటు మల్లి,యశ్వంత్,వీరన్న పాల్గొన్నారు.

ప్రజా అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం-జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్క రెడ్డి

విశాలాంధ్ర-చిప్పగిరి: రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్క రెడ్డి అన్నారు. గురువారం చిప్పగిరి మండల పరిధిలోని రామదుర్గంలో కూటమి ప్రభుత్వం వంద రోజులు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆపార్టీ సీనియర్ నాయకులు రామ దుర్గం తిమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ వీరభద్రగౌడ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడి ఉందని ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలంటే నగర డోనా రిజర్వాయర్, వేదవతి ప్రాజెక్టులను నిర్మించాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్టులో నిర్మాణంతో నియోజకవర్గం లోని ఆయా గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారంతోపాటు రైతుల పొలాలకు సాగునీరు అందించిన వారమవుతామన్నారు. నియోజకవర్గం లోని సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రతిపాదనల ద్వారా తెలియజేస్తూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల్లో భాగంగా కూటమి ఇచ్చిన హామీలను సూపర్ పథకాలను తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం సమస్యలు ఏవి ఉన్న నియోజకవర్గ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సభ ముఖముగా తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి కొండయ్య, వెలుగు ఏపీఎం నాగార్జున, ఉపాధి హామీ ఏపీవో మాధవ శంకర్, కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, మండల వ్యవసాయ అధికారిని జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ, టీడీపీ నాయకులు గుమ్మనూరు అంపయ్య, గోవిందు, యువ నాయకులు రవికుమార్ యాదవ్, పోతురాజు రాముడు, వన్నాల ఆంజనేయులు, సురేష్, సోమ శేఖర్ నాయుడు, శ్రీ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని వదలని ఫెవికాల్ వీఆర్వో-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-నందికొట్కూరు: 13 ఏళ్లుగా ఒకే మండలంలో ఓ విఆర్వో ఫేవికాల్ వీరునిగా అక్కడే ఉన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయం లో ఏ పని జరగాలన్నా, ఏ బదిలీ జరగాలన్నా, అసలు ఏ ఫైలు కదలాలన్న అతనికి తెలియకుండా ఏమి జరగదని కార్యాలయ సిబ్బందే చెబుతుంటారు. ఆయన ఏ ప్రభుత్వం వచ్చిన ఆ సంబంధిత ఎమ్మెల్యే, నాయకుల వద్దకు వెళ్ళడం పనులు చేయిస్తుండటం విశేషం. ఈ మండలంలో ఒకే చోట మండలం మారకుండా పని చేస్తున్న విఆర్వో పై గతంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, కొందరు ప్రజా, విద్యార్థి సంఘాల నేతలు ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని బదిలీలకు ముందే ఈ విఆర్వో లపై డి ఆర్వోకు పిర్యాదు చేసారు. అయితే ఎలాంటి స్పందన లేదని ఆ సంఘాల నేతలు గుర్రుగా ఉన్నారు. ప్రతి అధికారికి 5ఏళ్ళకు ఒకసారి బదిలీ అనేది సర్వసాధారణం, అయితే నందికొట్కూరు మండల తహశీల్దార్ కార్యాలయం విషయానికి వస్తే అసలు ఆ కార్యాలయంలో ఒక విఆర్వో 13 ఏళ్లుగా పని చేస్తున్నారు. మరొక విఆర్వో 12ఏళ్ళుగా పని చేస్తున్నారు మరి కొంత మంది విఆర్వో లు 7 సంవత్సరాలు గా పని చేస్తున్నారనీ, 5 ఏళ్ళకు పైగా పనిచేసిన ప్రతి అధికారి తప్పనిసరిగా బదిలీ చేయాలని గత నెలలో వచ్చిన బదిలీ ఆర్డర్ లో ఉంది అయినప్పటికీ 13 ఏళ్ళుగా ఒకే మండలం, సొంత మండలంలో పని చేస్తున్న జిల్లా ఉన్నతాధికారులు వారిని బదిలీ చేయలేకపోతున్నారనీ వదంతులు ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి 13 ఏళ్ళుగా పని చేస్తున్న వి ఆర్వో, 5 సంవత్సరాలకు పైబడి పని చేస్తున్న వి ఆర్వోలను మండలంలో నుండి ఇతర మండలానికి బదిలీ చేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రజా, విద్యార్థి సంఘాలు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

రివిట్మెంట్ పనులు త్వరలోనే ప్రారంభిస్తాం

జలాశయాన్ని పరిశీలించిన అధికారులు..నాయకులు

విశాలాంధ్ర-అవుకు: అవుకు జలాశయం వద్ద కుంగిన రివిట్మెంట్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ కబీర్ భాష అన్నారు. గురువారం ఎస్ ఆర్ బి సి ఎస్ ఈ వరప్రసాద్, ఈ ఈ సురేష్ బాబు, మండల తెలుగుదేశం నాయకులు ఐ ఉగ్రసేనారెడ్డి, తెలుగుదేశం మీడియా అధికార ప్రతినిధి కాట్రెడ్డి మల్లి కార్జున్రెడ్డి లతో కలిసి గురువారం రివిట్మెంట్ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ వరప్రసాద్ మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల ఆదేశాల మేరకు అవుకు జలాశయంలో నీటి సామర్థ్యాన్ని తగ్గించేందుకు జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 12 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నామని అన్నారు. అవుకు జలాశయంలోనికి ఐదువేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అన్నారు. ప్రస్తుతానికి అవుకు జలాశయంలో నాలుగు పాయింట్ ఒకటి నాలుగు టీఎంసీల నేటి నిల్వ ఉందని, ఈ సామర్థ్యాన్ని 3.5 టిఎంసిలకు తగ్గించే వరకు నీటిని తరలిస్తామని అన్నారు. రివిట్మెంట్ కుంగిన ప్రదేశాన్ని మట్టితో నింపి నీటి లీకేజీని అరికట్టామని అన్నారు. ప్రస్తుతానికి అవుకు జలాశయం కు ఎలాంటి ప్రమాదము లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ పూర్తయిన వెంటనే కుంగిన ప్రదేశంలో రెవిట్మెంట్ను , మట్టిని తొలగించి గతంలో ఉన్న రివిట్మెంటును యదాస్థితికి తీసుకొస్తామని అన్నారు. జలాశయానికి సంబంధించిన నివేదికలను మంత్రులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు వెంకటరమణ నాయక్, దంతల రమణ, తిక్కన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డీఈ కొండన్నకు మెమో జారీ

అవుకు జలాశయం రెవిట్మెంట్ కుంగిన ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ ఆర్బిసి డిఈ కొండనకు మేము జారీ చేసి నట్లు ఎస్ఈ వరప్రసాద్ తెలిపారు. రివి ట్మెంట్ పొంగిన ప్రాంతాన్ని గురువారం ఉద యం పది గంటల సమయంలో తెలుగు దేశం నాయకులతో కలిసి ఆయన పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ అవుకు జలాశయం రివీట్ మెంట్ కుంగిన ప్రదేశానికి ఆలస్యంగా చేరుకోవ డమే కాక విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించినందుకు మేము జారీ చేశామన్నారు.

మండల పరిషత్‌లో..

పలువురు అధికారుల బదిలీలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు న్న పలువురు అధికారులు బదిలీ అయ్యారు. ఈవోపీఆర్డి మహిధర్‌రెడ్డి, గడివేముల మం డలం పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణారెడ్డి నంద్యాలకు బదిలీ అయ్యారు. మాయలూరు పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు సంజా మల మండలం గిద్దలూరు, కొండుపల్లి కార్య దర్శి స్వర్ణకుమార్ నంద్యాలకు, హరివరం కా ర్యదర్శి బండి రాజశేఖర్ మండలంలోని పెద్ద యమ్మనూరు సచివాలయానికి బదిలీ అయ్యా రు.మాయలూరు సచివాలయానికి సంజామ ల మండలంలోని ముదిగేడు కార్యదర్శి వెం కట దివాకర్‌రెడ్డి, బనగానపల్లె మండలం యాగంటిపల్లె-హరివరం సచివాలయానికి స్వర్ణలత, దొర్నిపాడు మండలం కొండాపురం నుండి కొండుపల్లి సచివాలయానికి సుమిత్ర బదిలీ అయ్యారు. తుడుమలదిన్నె మహిళా పోలీస్ శిరివెళ్ల మండలం కోటపాడుకు, ఉయ్యాలవాడ సచివాలయం వెల్ఫేర్ అసి స్టెంట్ మోహన్ తుగ్గలి మండల కేంద్రానికి బదిలీ అయినట్లు గురువారం మండల పరిషత్ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి.

శరన్నవరాత్రుల పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రి శ్రీవాసవి కన్యకా పరమే శ్వరి ఆలయ దసరా నవరాత్రుల ఉత్సవాల పుస్తకాలను ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు వంకదార లక్ష్మణ్‌బాబు గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అక్టోబరు 3 నుంచి 15 వరకు ఉత్సవాలు జరగనున్నాయన్నారు.అక్టోబర్ 3న శ్రీరాజేశ్వరిదేవి, 4న సావిత్రిదేవి, 5న శారదాదేవి, 6 న గాయత్రీదేవి, 7న సా యంత్రం తోటోత్సవం,రాత్రి అన్నపూర్ణాదేవి 8న భవానిదేవి, 9న పగలు బిందెసేవ, 10న మహిషాసుర మర్దిని, 11న ధనలక్ష్మిదేవి, 12 న విజయదశమి సందర్భంగా విజయలక్ష్మి అలంకారంతో గ్రామోత్సవం, 13న వసంతోత్సవం, 14న పాన్పుసేవ, 15పవిత్రోత్రవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ ఉపా ధ్యక్షులు తొమ్మంద్రు మల్లికార్జున,బచ్చు సుబ్రమాణ్యం,ఉపకార్యదర్శులు జ్వాలానరసిం హులు, బచ్చు శ్రీనివాసులు,కోశాధికారి నవత ప్రసాద్,సభ్యులు ఐడియాబాబు, తొమ్మంద్రు నాగేంద్రకుమార్ లు పాల్గొన్నారు.

అంగన్ వాడీలకు మౌలిక వసతులు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: నియోజకవర్గ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలలో మౌ లికవసతుల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈ మురళీధర్ పేర్కొ న్నారు.గురువారం మండలంలోని ఆర్.పాంపల్లె, కొండుపల్లె, నర్సిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఏఈ ఫణీత్ కృష్ణతో కలిసి పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పనుల్లో భాగంగా తాగునీరు, బాత్రూంలు, మరుగుదొడ్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. కొండుపల్లి అంగన్వాడి కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

టీడీపీ నాయకులు విరాళాల సేకరణ

విశాలాంధ్ర-డోన్ రూరల్: వరద బాధితులకు అండగా ఉంటామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీ.ఈ. కేశన్న గౌడ్ అన్నారు.విజయవాడ వరద బాధితుల కోసం కొండ పేటలో గురువారం విరాళాల సేకరిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని సిఎం చంద్ర బాబునాయుడు ప్రజల కోసం కృషి చేసే ముఖ్య మంత్రి అని తెలిపారు. వరదలలో నష్ట నివారణ చర్యలలో భాగంగా పెద్దాయన కోట్ల సూచన మేరకు వరద బాధితులకు అండగా నిలిచి తమ వంతు సహాయ పడడం సంతృప్తిగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేషఫణి గౌడ్ ,కిరణ్ యాదవ్, భాష్యం శ్రీధర్, గోసానిపల్లి శ్రీరాములు, యాపదిన్నె రంగన్న, రాము గౌడ్, యల్లగౌడ్, మనోజర్ తదితర టీడీపి నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

ఆలయ ప్రక్షాళన కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వెలుగోడు : లడ్డువివాదంతో తిరుమల అపవిత్రమైందని, దేవాలయాల ప్రక్షాళన పేరుతో ఎన్డీఏ కూటమి నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తు న్నారు. అందులో భాగంగా వెలుగోడులో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా వెలుగోడులో లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో టిడిపి, జనసేన నాయకులు అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మాజీ సర్పంచు అబ్దుల్ కలాం, టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్, శంకర్‌రెడ్డి, జనసేన నాయకులు శాలుభాష, సుకన్య, భాస్కర్, ప్రసన్నవలి, అంకారావు, నాగగోపాల్, కళ్యాణ్ లు పాల్గొన్నారు.

మిడుతూరులో పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-మిడుతూరు : మండల కేంద్రంలో మిడుతూరులో గురువారం స్థానిక వెలుగు కార్యాలయం నందు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సీడీపీవో కోటేశ్వరమ్మ సంక్షేమంలో మండల సూపర్ వైజర్‌లు వరలక్ష్మి,వేమారెడ్డి రేణుకాదేవి అధ్యక్షతన పౌష్టికాహార మాసో త్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణా అభివృద్ధికి తోడ్పడే ఆహార పదార్థాలు,ఆకుకూరలు,రకరకాల పిండి వంటల తో,మిల్లెట్స్ ఉపయోగించి చేసే వంటకాలను స్టాలు ఏర్పాటు చేశారు.. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియచేస్తూ మహిళ లలో కిషోర బాలికలలో రక్త హీనతను ఎలా నివారించాలని అంశాలపై గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణిస్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం మరియు పసిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమా వేడుకలు వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ, మండల విద్యా శాఖ అధికారి,హెల్త్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాష కార్పొరేషన్ కు కృషి చేస్తున్న మంత్రి

విశాలాంధ్ర-నంద్యాల : ఆగస్టు 13న ఆంధ్రప్రదేశ్ దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పెద్దలు డాక్టర్ బాబన్, అలాగే రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహమ్మద్ (బుజ్జీ అన్న) గౌరవ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్‌తో దూదేకుల కుల సమస్యలపై చర్చించారు.ఇటీవల జరిగిన మైనార్టీ శాఖ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి దూదేకుల కార్పొరేషన్ గురించి తెలియజేసి, వెంటనే మంత్రి ముఖ్యమంత్రితో ఆమో దింప చేసినందుకు డా.బాబన్ ఆధ్వర్యంలో మంత్రిని సత్కరించి సన్మానించారు.

మొక్కలు నాటిన వృక్షయజ్ఞం కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరం బ్రాంచ్ పాఠశాలలో గు రువారం వృక్ష యజ్ఞం సేవా సంస్థ ఆధ్వర్యం లో మొక్కలను నాటా రు. వృక్షయజ్ఞం సొసై టీ వ్యవస్థాపకురాలు లావణ్య, అపుస్మ సం ఘం అధ్యక్షుడు, వృక్షయజ్ఞం సొసైటీ ప్రధాన కార్యదర్శి అమీర్ భాష ఆధ్వర్యంలో సం ఘం సభ్యులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా సొసైటీ ఫౌండర్ లావణ్య మాట్లా డుతూ వృక్షయజ్ఞం సంస్థను స్థాపించి నాలుగేళ్లుగా విరివిగా కార్యక్రమాలు చేపట్టి పలుచోట్ల చెట్లను నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలను దానం చేయడం కూడా ఎంతో పుణ్య ప్రదమన్నారు. ఆళ్లగడ్డలో తమ సంస్థ చేపట్టిన కార్యక్రమానికి సహకారం అందిస్తున్న సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అమీర్ భాష మాట్లాడుతూ పచ్చని చెట్లు .. ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేయాలని సూచించారు.వృక్ష యజ్ఞం సేవా సంస్థ కోశాధికారి హరిప్రియ, శ్రీ భారతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయ సిబ్బంది, సంఘ సభ్యులు వెంకటేశ్వరమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-వెల్దుర్తి: టీడీపీ ప్రభుత్వంతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందు తాయన్నారు.గురువారం మండల పరిధిలోని సిద్ధనగట్టు, రామళ్లకోటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికితిరిగి టీడీపీ అందిస్తున్న పథకాలను వివరిస్తూ వైసీపీ చేసిన అరచాకలనుప్రజలకువివరించారు.గ్రామ నాయకులు సిద్ధన గట్టు వెంకటేశ్వర్లు, రామలకోట రమణ, బుజ్జి అధికారులు పాల్గొన్నారు.

బడి... సమస్యల ఒడి



విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని డి.వని పెంటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపో యింది. పాఠశాలలో రెండు భవనాలు ఉన్నా ఒ కటి శిథిలావస్థకు చేరి పెచ్చులూడి కూలే స్థితిలో ఉంది. ఉన్న ఒక్క భవనంలోనే 24 మంది విద్యా ర్థులతో అయిదు తరగతులను నిర్వహిస్తున్నారు. శిదిలావస్థకు చేరుకున్న భవనం వద్ద, విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్ల వద్ద గ్రామానికి చెం దిన ఆకతాయిలు మద్యం బాబులు మద్యం తాగు తూ సీసాలను అక్కడే వదిలి వెళ్తున్నారు. రాత్రిల్లు మద్యం తాగుతున్నా చర్యలేవీ తీసుకోవడం లేదని విద్యార్థులు,ఉపాధ్యాయులువాపోతున్నారు. ఆయా పరిసరాల్లో తిరుగుతున్న విద్యార్థులకు గాజు సీసా ల ముక్కలు గుచ్చుకోవడంతో గాయాలపాలవుతు న్నారు. ఆకతాయిలు పాఠశాల ఆవరణలో మల మూత్ర విసర్జన చేస్తుండటంతో దుర్వాసన తట్టుకో లేక విద్యార్థులు అల్లాడుతున్నారు. ఉన్నతాధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజ మాన్యం, తల్లిదండ్రులు కోరుతున్నారు.

దుర్వాసన అధికమైంది

పద్మావతి, ప్రధానోపాధ్యాయిని, డి.వనిపెంట

పాఠశాలకు ఉన్న ఒక్క భవనంలోనే 5 తరగతులను నిర్వహిస్తున్నాం. పాఠశాల భవనం పరిసరాల్లో కొందరు వ్యక్తులు రాత్రి సమయాల్లో మద్యం తాగడం, అక్కడే మల మూత్ర విసర్జన చేస్తుండటంతో పరిసరాలు కంపుకొడుతున్నాయి. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధి కారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించా లని బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు వాహన చోదకులు సూచించారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు పోలీస్‌స్టేషన్ పరిధి లో ఎస్ఐ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమా లు, ప్రమాదాల నివరణపై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు ఆర్టిఓ ఏఎస్ఎన్ రెడ్డి, నేషనల్ హైవేఇంజనీరు శ్రీనివాసులు హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహ నాల్లో అధికాలోడుతో వెళ్లకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదా లు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి డ్రైవరు కూడా వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదన్నారు. ప్రమాదాలు ఎప్పుడైనా జరగ వచ్చని అజాగ్రత్తగా ఎవరుఉండకూడదని సూచిం చారు. అంతేకాకుండా రోడ్లపై వేసిన సైన్ బోర్డు లపై అవగాహన కలిగివుండలని సూచించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: దేవాలయాల అభివృద్ధి కి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన దేవస్థాన కమిటీ చైర్మన్ సింగా నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కలుగొట్లలో చెన్నకేశవ స్వామి, ఆంజనేయ స్వామి , కనకదుర్గ ఆలయాలకు ఏకగ్రీవంగా చైర్మన్ గా నారాయణ రెడ్డి ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆలయకమిటీ చైర్మన్ ఏకగ్రీవంగా ఎ న్నుకున్నందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపా రు. కలుగొట్ల అర్జున్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళాప్రాంగణం పరిశీలన

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శే షాద్రి గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణం (శక్తి సదన్) ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. ఈ సదస్సులో అక్కడ ఉన్న వారికి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, తదితరులు పాల్గొనారు.

సర్పంచులు మరియు ఎంపీటీసీ మెంబర్లతో సమావేశం

విశాలాంధ్ర-సి.బెళగల్ : స్వర్ణాంధ్ర విజయం 2047 కార్యక్రమంలో భాగంగా మండలం నందలి అందరూ సర్పంచులు ఎంపీటీసీ మెంబర్లు స్కూల్ కమిటీ చైర్మన్ లతో సమావేశం నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునప్ప అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామల హాజరై సమావేశం ఏర్పాటు చేసి విజన్ 2047 డాక్యుమెంటరీ తయారు చేయుటకు వారి యొక్క సలహాలు తీసుకోవడం జరిగినది. వీటిలో ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామాలలో ఏర్పాటు చేయవలసిన కార్యక్రమాలను గురించి అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడము సి బెళగల్ చెరువుని 365 రోజులు నీళ్లు చెరువులో ఉండడంతో చుట్టుపక్కల గ్రామాలైన బూరాన్ దొడ్డి, గొల్లలదొడ్డి, కృష్ణ దొడ్డి, సి బెళగల్ గ్రామాల్లోఉన్న బావులు మరియు బోర్లకు నీటి ఊటలు రావటం జరుగుతుందని కావున రైతులు పంటలు పండించుకోవడానికి కావలసిన నీటి సౌకర్యం ఉంటుందని వారు తెలియజేశారు . అదేవిధంగా బాలికలకు హాస్టల్ సౌకర్యము అదేవిధంగా మండల హెడ్ క్వార్టర్ లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయడము తర్వాత తుంగభద్ర నది ప్రాంతములో రైతుల పండించిన ఉల్లిగడ్డలు మరియుమిరపకాయల కొరకు కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలని కోరారు . అలాగే రహదారులు మండల కేంద్రానికి అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కంబదహాల్ మరియు కొత్తకోట, పోలకల్ గ్రామాలలో బాలికలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని అలాగే మండల కేంద్రమైన సి.బెళగల్ లో ఐటిఐ మరియు ఒకేషనల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేయాలని మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూలు కస్తూర్బా స్కూలుకు అప్రోచ్ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని వారు సూచించారు.ఈ విధంగా ప్రజలందరూ విజన్ 247 ఏర్పాటు చేయడంలో అంటే విజన్ డాక్యుమెంటరీ తయారు చేయడంలో మండల ప్రజల యొక్క భాగ్య స్వామి ఎంతో కీలకమైనదని ప్రజల యొక్క భాగస్వామ్యంతో ఈ విజయం ఏర్పాటు చేసి రాబోవు దినాలలో మండలాన్ని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సాంస్కృతికంగా డెవలప్ చేసుకోవడానికి వీలు వడుతుందని అన్నారు .మండలంలో ఉన్నటువంటి యువకులకు మరియు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న వారి కొరకు సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టాలని అప్పుడే మండలంలో ఉన్నటువంటి చదువుకున్న మేలు జరుగుతుందని ఈ విధంగా ప్రజల బాగా స్వామ్యంతో విజయం డాక్యుమెంటరీ 20 47 తయారు చేయడం చాలా సంతోషకరమని మండల ప్రత్యేక అధికారి గారు కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏసి రాముదు విస్తరణ అధికారి సందీప్, మండల విద్యాశాఖ అధికారి ఆదాం భాష మండలం లోని సర్పంచులు మరియుఎంపీటీసీ మెంబర్లు స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పేరు స్వర్ణాంధ్ర ఎట్ ది రేట్ 2017 వర్క్ షాప్ ఆన్ ప్రిపరేషన్ ఆఫ్ మండల ప్లానింగ్ 2024-29 ఐదు సంవత్సరాల ప్రణాళికలు తయారు చేయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం-మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: తెలుగుదేశంపార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీపీ మండడి వెంకటరమణ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం తెలిపారు.గురువారం మండలంలోని పారుమంచాలలో పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి పారుమంచాల గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో ప్రజలకు అవగాహన కల్పించి వివరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని వారు అన్నారు. అవ్వ, తాతలకుపె న్షన్ ఒకేసారి నాలుగు వేలు పెంచి వారికి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపారన్నారు.డిఎస్సినోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని వారు అన్నారు . ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్లు ప్రారంభించి ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతున్నారని వారు తెలిపారు. రైతులకు ల్యాండ్ టైటిల్ యాక్టింగ్ రద్దు చే సి,ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని వారు తెలిపారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క ధ్యేయమని వారు తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ స్టిక్కర్లను అతికించి,టిడిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి విజయ్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్ లింగమయ్య ,మహిళా పోలీస్ మహేశ్వరి,టిడిపి నాయకులు తడకల నబి రసూల్, తెలుగు వెంకటరమణ,లింగోజి, తిరుపటీ రాముడు, పాపారాయుడు, సిపిఎం కర్ణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ త్వరలోనే నెరవేరుస్తా

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: రా ష్ట్రాన్ని అభివృద్ధి చేసేం దుకు ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు ఓ సైనికుడిలా కృషి చేస్తు న్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం బాచేపల్లిలో అధికారులు, నాయకులు ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజ లకు ఏం చేసిందో వివరించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం జరుగు తుందన్నారు. దీపావళికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వ బోతు న్నామన్నారు.బాచేపల్లిలో మసీదు, స్మశానానికి కాంపౌండ్ వాల్ కావా లని ముస్లిం మతపెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.అన్ని హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఐసిడిఎస్ పోషక మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడీలు ఏర్పాటు చేసిన సీమంతం, అన్నప్రాసనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంపీడీవో మహబూబ్‌ఖాన్,తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, మండల టీడీపీ కన్వీనర్ హరికుమార్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, సర్వేయర్ రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి: కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజల కెంతో మేలు జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. చాగలమర్రి లోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక లో గురువారం ఆమె పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి..సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాలన

విశాలాంధ్ర-నంద్యాల : పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. గురువారం స్థానిక నందమూరి నగర్ నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు, స్టిక్కర్లు ఎన్ఎండి ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. అనంతరం ఫయాజ్ మాట్లా డుతూ 100 రోజులు పూర్తిచేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించు కుంటుందని తెలిపారు.

విజయాలు సాధించిన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులో విజయాలు సాధించిందని మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, టిడిపి నాయకులు తిమోతి అన్నారు. గురువారం పట్ట ణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం సా ధించిన విజయాలు ప్రజలకు వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్ పెంపు, మెగా డిఎస్సి, అన్న క్యాంటీన్ రూ.5లకే భోజ నం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బుక్ లెట్ అందజేత

విశాలాంధ్ర-నంద్యాల : ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ బుక్ లెట్ ను నంద్యాల జిల్లా డివిజనల్ రెవిన్యూ అధికారి ఏ. పద్మజకు సంఘం జిల్లా నాయకులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రప్ప మాట్లాడుతూ సంఘంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్రంలోని అన్నీ జిల్లాల కార్యవర్గ సభ్యుల వివరాలు, తీసుకొన్న నిర్ణయాలు, చేసిన తీర్మానాలు ఇలా పూర్తి సమాచారంతో కూడిన బుక్‌లెట్‌ను డిఆర్‌ఓకు అందజేశా మన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ ఆదేశాల మేరకు అన్నీ జిల్లాల కలెక్టర్ లకు బుక్ లెట్ అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై పోరాడుతున్న ఏకై క సంఘం కె.ఆర్. సూర్య నారాయణ నేతృత్వంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మాత్రమే అని కొనియాడారు. జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, జిల్లా సహ అధ్యక్షులు శ్రీహరి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, సిటీ అధ్యక్షులు సత్యం, మహిళా నాయకు రాలు లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నదని మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని మదనంతపురం, కొలిమి గుండ్ల గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొలిమిగుండ్ల నాయకులు గూడూరు నాగేశ్వరరెడ్డి, అందే రాము,నరసింహుడు, గూలి నాగేశ్వర్‌రెడ్డి, రవికుమార్, నాగా ర్జునరెడ్డి, చిన్నంపల్లి బ్రదర్స్, మంద విజయ్, టైలర్ వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె: ఎనకండ్లలో ఇది మంచి ప్రభుత్వం ఆర్అండ్‌బి శాఖ మం త్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ బాలతిమ్మారెడ్డి, బీసీ మద న భూపాల్‌రెడ్డి, విద్యుత్ ఏఈ గజప్ప, కార్యకర్తలు, గ్రామ ప్రజలు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే పేదలకు న్యాయం జరుగుతుందని వల్లంపాడు సర్పంచు జగదీశ్వర్ రెడ్డి పే ర్కొన్నారు. గురువారం వల్లంపాడు,లింగాల, గుంజలపాడు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగాల నాయుడు, గుంజలపాడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.